**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.04-2017.**

# మోటారు వాహనాల చోరీలకు పాల్పడే నలుగురు నిందితులు అరెస్ట్ మరియు జువైనల్‌ను జువైనల్ హోంకు తరలింపు.

***వారి వద్ద నుండి సుమారు రూ. 6 లక్షల విలువగల, 20 మోటారు సైకిళ్ళు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.02.04.2017న సి.సి.యస్ పోలీసు వారు వివిధ ప్రదేశాలలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ క్రమంలో డాబాకొట్ల సెంటర్, సితారా సెంటర్, రామవరప్పాడు రింగ్ సెంటర్, లెనిన్ సెంటర్ల సమీపంలో మోటారు వాహనాలపై అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఈ ఐదుగురు యువకులు విడివిడిగా మోటారు వాహనాలు చోరీ చేసినట్లు వెల్లడవడంతో, అరెస్ట్ చేసి, వారి వద్దనుండి మొత్తం సుమారు 6 లక్షల విలువైన 20 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

***<u>జి. కొండూరుకు చెందిన లింగాల బాబు అరెస్టు - 10 మోటారు సైకిళ్ళు స్వాదీనం:-</u>***

నిందితుడు కృష్ణాజిల్లా, జి.కొండురుకు చెందిన లింగాల బాబు (30) ఇతను కూలి పనులు చేసుకుంటాడు. ఈ క్రమంలో చెడుసావాసాలకు అలవాటుపడి జల్సాలలు చేసేవాడు. ఈ క్రమంలో తాను పనిచేయగా వచ్చిన డబ్బులు తన జల్సాలకు సరిపోక ఏవిధంగానైనా డబ్బులు సంపాధించాలనే ఉద్ధేశంతో మొటారుసైకిళ్ళను దొంగిలించి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనుకున్నాడు. అనుకున్నదే తడవుగా తనకు తెలిసిన విధంగా మోటారు సైకిల్‌కు ఉన్న ప్లగ్‌ను తీసేసి వైర్లను కలిపి బండిని స్టార్ట్ చేస్తాడు. ఈ విధంగా గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఒన్‌టౌన్‌లోని కే.అర్.మార్కెట్ సమీపంలో పార్కింగ్ చేసిఉన్న జానా మణికుమార్‌కు చెందిన పాషన్‌ప్లస్‌ను దొంగిలించాడు. మూడు రోజుల తరువాత ఒకే రోజు ఉదయం సత్యనారాయణపురం పరిధిలోని శ్రీనగర్ కాలనీలో పార్క్ చేసి ఉన్న సుజికీ యాక్సిస్ వాహనాన్ని దొంగిలించాడు. అదే రోజు రాత్రి మొగల్‌రాజపురం సెంటర్‌లో పార్క్ చేసి ఉన్న పరవ్వతనేని వేణు వాహనాన్ని దొంగిలించాడు. నవంబర్ నెలలో భవానిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న నిర్మాలాదేవి మోటారు సైకిల్‌ను దొంగిలించాడు. తరువాత డిసెంబర్ నెలలో రెండు మోటారు సైకిళ్ళను మరియు గత రెండు నెలల (ఫిబ్రవరి మరియు మార్చి నెలల) కాలంలో నాలుగు మోటారు వాహనాలను దొంగిలించాడు.

దొంగిలించిన వాహనాన్ని ఈ రోజు అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనే ఉద్ధేశంతో డాబాకొట్లు సెంటర్ సమీపంలోకి రాగా అక్కడ సి.సి.యస్ పోలీసు వారి వాహన తనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి మొత్తం 10 మొటారు వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

**(మిగతా.... 2వ పేజిలో...)**

**విజయవాడ కానూరు, సనత్‌నగర్‌కు చెందిన షేక్ ఖాశిం అరెస్టు - 6 మోటారు సైకిళ్ళు స్వాధీనం:-**

విజయవాడ కానూరు, సనత్‌నగర్‌కు చెందిన షేక్ ఖాశిం (22) ఇతను ఖాళీగా ఉండి ఈ క్రమంలో జల్సాలకు అలవాటు పడి బైకుదొంగతనాలు చేయడం ప్రారంభించాడు. గత డిసెంబర్‌నెలలో బస్టాండ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న గద్దల ప్రభావతికి చెందిన మోటారు సైకిళ్‌ను మారుతాళాలతో దొంగిలించాడు. అదే విధంగా గత మూడు నెలల కాలంలో వి.యం.సి. కార్యాలయం సమీపంలో, పండిట్ నెహ్రు బస్టాండ్ సమీపంలో మరియు సత్యన్నారయణపురం పోలీస్ స్టేషన్ సమీపాలలో పార్క్ చేసి ఉన్న మోటారు వాహనాలను మారుతాళాలను ఉపయోగించుకుని దొంగిలించేవాడు. ఈ విధంగా మొత్తం 6 మోటారు సైకిళ్ళను దొంగిలించాడు.

దొంగిలించిన వాహనాలలో ఒక బండిపై తిరుగుతున్న సమయంలో ఎన్.టి.ఆర్ సర్కిల్ వద్ద సి.సి.యస్ పోలీసుల తనిఖీలను గమనించి వెనక్కు తిరిగి పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి 6 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

**ఇద్దరు యువకులు చీపురుపల్లి ప్రేమ్ మరియు బొక్కురు అమర్ అరెస్టు - 2 మోటారు సైకిల్ స్వాధీనం:-**

విజయవాడ రామవరప్పుడుకు చెందిన చీపురుపల్లి ప్రేమ్ అలియాస్ కనకరాజు (20) మరియు విజయనగరం పార్వతీపురానికి చెందిన బొక్కురు ఆమర్ (21) ఇతను ప్రస్తుతం విజయవాడలో రామవరప్పాడులో ముఠాపని చేసుకుంటాడు. ఈ క్రమంలో వీరు ఇద్దరు స్నేహితులుగా మారి జల్సాలు చేయడం చేసేవారు. వీరి జల్సాలకు వచ్చిన డబ్బులు సరిపోక పోవడంతో ఏవిధంగానైనా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలనుకున్నారు. ఈ క్రమంలోనే వారు మోటారుసైకిళ్ళను దొంగిలించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా గత ఫిబ్రవరినెలలో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిదిలో ముత్యాలంపాడు వద్ద పార్క్ చేసి ఉన్న హోండా యాక్టివాను దొంగిలించాడు. తరువాత మార్చి నెలలో పటమట, టెలిఫోన్ కాలనీ ఏరియాలో పార్క్ చేసి ఉన్న పల్సర్ బైకు యొక్క తాళం కిట్టు (ఫోక్ స్పోల్) ను స్క్రూలను ఉడతీసి బైకును దొంగిలించారు.

ఈ విధంగా దొంగిలించిన పల్సర్‌ను ఈరోజు అమ్ముకుందామని వెళ్ళే క్రమంలో రామవరప్పాడు రింగ్ వద్దకు రాగా అక్కడ సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

**చిట్టినగర్‌కు చెందిన జువైనల్ జువైనల్‌హోంకు తరలింపు - 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం:-**

అదే విధంగా ఈ రోజు లెనిన్‌సెంటర్ సమీపంలో సి.సి.యస్ పోలీసులు వాహన తనిఖీ చేయు సమయంలో ఒక జువైనల్ బైకుపై తిరగడం గమనించి అదుపులోనికి తీసుకుని విచారించగా ఇతను ఆ వాహనాన్ని మారుతాళాలతో దొంగిలించి తీసుకుని వస్తునట్లు విచారణలో తేలడంతో వారిని అదుపులోనికి తీసుకుని జువైనల్ వద్ద నుండి దొంగిలించిన మొత్తం రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకుని ఆ జువైనల్‌ను జూవైనల్ హోంకు తరలించడం జరిగింది.

ఈ రోజు అనగా ది.07.04.2017 న సి.సియస్ పోలీసులు విజయవాడ నగరంలోని పలు ప్రదేశాలలో వాహనతనిఖీలను నిర్వహించారు. ఈ క్రమంలో నలుగురు యువకులను మరియు ఒక జువైనల్‌ను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 6 లక్షల విలువైన 20 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మరియు జువైనల్‌ను జెవైనల్‌హోంకు తరలించడం జరిగింది.

---xx---